RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 207 పేజీలు - 08 మంగళవారం 23 జూన్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## కేంద్రమంత్రి అశ్వినీ వైష్టవ్‌తో
# సిఎం భేటీ

- కిషన్ రెడ్డితో కలసి వెళ్లిన రేవంత్
- మెట్రో రెండోదశ విస్తరణ తదితర ప్రాజెక్టులపై చర్చ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 22:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం భేటీ అయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రైల్వేమంత్రితో రైల్ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 అనుమతులపై వారు చర్చిం చారు. ఐఆర్‌ఎఫ్‌సీ రుణ నిధుల విడుదల పైనా నేతలు సమీక్షించినట్లు సమాచారం.

మిగతా2లో...



## ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

- రైతుల ప్రయోజనాలు కాపాడి తీరుతాం
- నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 22:** తెలంగాణ హక్కుల పరిరక్షణెలి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. తుంగభద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని

మిగతా2లో...



## లక్నోలో భారీ అగ్నిప్రమాదం

- కోచింగ్ సెంటర్‌లో మంటలు..14మంది దుర్మరణం
- తక్షణమే చర్యలకు దిగిన యూపి సిఎం యోగి
- ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి



**తొలి అక్షరం/లక్నో,జూన్ 22:** ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీగంజ్ జిల్లా పూర్నియా ప్రాంతంలో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో కోచింగ్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. మంటలు వేగంగా

మిగతా2లో...

## ఇందిరమ్మ రాజ్యాం.. ఇంటింటా సంక్షోభం

- ప్రజలను విస్మరించి పార్టీ పెద్దల కోసం పాలన
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు




## ఓట్, సీట్ చోరీలో
# బిజెపి నిమగ్నం

- సర్ ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వంద ఖాయం
- బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణలో టీపీసీసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**తొలి అక్షరం/హనుమకొండ,జూన్ 22:** సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్‌కుమార్ గౌడ్

మిగతా2లో...





## సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

- జిల్లాకో మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి అమలు
- ఏడాది కాలంలో 3.65 లక్షల పాస్‌బుక్‌ల జారీ
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 22:** రైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

మిగతా2లో...

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు
# పూర్తి సహకారం

● దేవరకద్ర డిఆర్ఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి ● కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సిఎం రేవంత్ భేటీ ● రక్షణ భూములు కేటాయించినందుకు కృతజ్ఞతలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 22:** ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రాష్ట్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని సిఎం రేంవత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయిoపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తా మని కేంద్రమంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయుసేన

మిగతా2లో...

## ఎపిలో పలు జిల్లాలకు
# వర్ష హెచ్చరిక

- అప్రమత్తం చేసిన విపత్తు నిర్వహణ శాఖ



**తొలి అక్షరం/అమరావతి,జూన్ 22:** ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ మేరకు ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం

మిగతా2లో...

## భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

రాయదుర్గం భూముల వేలంపై హరీష్ రావు ఫైర్




**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,జూన్ 22:** హైదరా బాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పటి ప్రభుత్వం ఎకరం భూమిచ్చిందని, అయితే...

మిగతా2లో...

## వర్షాకాలంలో
# ప్రజల భద్రతే ప్రాధాన్యం

● ఆర్ అండ్ బి అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలి ● వరదల సమయంలో తక్షణ స్పందన కోసం సిద్ధం ● వరద ప్రాంతాల్లో అధికారులు పూర్తి అప్రమత్తత ● అత్యవసర పరిస్థితుల కోసం యంత్రాలు, సామగ్రిని సిద్ధం చేయాలి ● రెడ్ అలర్ట్ సమయంలో 24 గంటల పాటు క్షేత్రస్థాయిలో ఉండాలి ● నష్టం జరిగిన 24 గంటల్లోపు పూర్తి నివేదికలు సమర్పించాలి ● రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



# లక్నోలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపించడంతో భవనం మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో లోపల ఉన్న విద్యార్థులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ భవనంలో కోచింగ్ సెంటర్‌తో పాటు పలు దుకాణాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఐదుగురు నుంచి ఏడుగురు విద్యార్థులు భవనం నుంచి దూకినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఎనిమిది ÷రిరజన్లతో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పలువురు విద్యార్థులు భవనంలో చిక్కుకుపోయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఘోర అగ్నిప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో ప్రధానమంత్రి జాతీయ ఉపశమన నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికీ రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలీగంజ్ ప్రాంతంలోని ఓ కోచింగ్ సెంటర్‌లో జరిగిన ఈ అగ్నిప్రమాదం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. లఖ్‌నవూ కోచింగ్ సెంటర్ అగ్నిప్రమాద స్థలాన్ని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. అగ్నిప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో కొంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. అలాగే బాధిత కుటుంబాల కు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి నివేదిక అందించాలని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ), అదనపు ప్రధాన కార్యదర్శి (హోం)లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్‌ఐఆర్‌పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో మీనాక్షి నటరాజన్‌తో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలవడం ఖాయమని మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళ్తున్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆర్ఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ రాజ్యాం..ఇంటింటా సంక్షోభం

**తొలి అక్షరం/హనుమకొండ,జూన్ 22:** బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను ఆదుకుంటే... కాంగ్రెస్ నేతలు వారి పెద్దలను చూసుకుంటున్నారని, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్దాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని విమర్శించారు. మడికొండలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని.. పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయ్యిందని... అయినా ప్రజల మమకారం పోలేదని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రమంతటా గులాబీ జెండా రెపరెపలే కనిపిస్తున్నాయన్నారు.

'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు... అధికారం మనకు మాత్రమే సొత్తు అనుకోవద్దు. ప్రజలకు మేలు చేస్తారేమో అని ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు' అని చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుందని.. కానీ 420 హామీలు ఇవ్వడంతో తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. బాండ్ పేపర్లు ఇచ్చి, పథకాల వరద పారిస్తామన్నారని తెలిపారు. సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద తప్ప... అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కండలు తిరిగిన ఉస్తాదు అయినా మూడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. మూడు నెలల్లోనే పిల్లలు పుట్టరని తెలుసని, కానీ 30 నెలల్లో పుట్టకపోతే ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో బూతుల మోతలు, పచ్చి అబద్దాలు తప్ప ఏమీ లేవని మాజీ మంత్రి విమర్శించారు. ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం తప్పదని మొదటినుంచీ చెబుతున్నామని అన్నారు. వంద సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్.. రాష్ట్రానికి వంద పైసలైనా తెచ్చారా అని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే.. డబ్బుల సంచులన్నీ ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు ఎగొట్టి, యూరియా కోసం లైన్‌లలో నిలబడే పరిస్థితికి రైతులను తీసుకొచ్చారన్నారు. 30 నెలల్లో వినాశనం జరిగిందని.. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సోమవార రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 3.65 లక్షల పాస్‌బుక్‌లు జారీ చేసినట్లు వెల్లడించారు. తంలో పాస్‌బుక్ కోసం రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులకు ముగింపు పలుకుతూ రైతు దరఖాస్తు చేసిన వెంటనే పాస్‌బుక్ అందే విధంగా వ్యవస్థను పారదర్శకంగా, వేగవంతంగా రూపొందించామని చెప్పారు. రైతు ఒక్కసారి దరఖాస్తు చేస్తే తిరిగి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జత చేసే నిబంధనను ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఐదు మండలాల్లో పరిస్థితులను మంత్రిగారు సమీక్షించారు. ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోందని అధికారులు వివరించగా, అక్కడి అనుభవాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే రెండో దశలో ప్రతి జిల్లాకు ఒక మండలంలో అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని మంత్రి గారు ఆదేశించారు. మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులలో, ఇప్పటివరకు ఆరు లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలియజేశారు. మిగిలిన దరఖాస్తులకు వచ్చే 15 రోజుల్లో నోటీసులు జారీ పూర్తి చేయాలని, ఆ తర్వాత 30 రోజుల గడువు ముగిసిన వెంటనే అర్హులైన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. త ప్రభుత్వం సాదాబైనామా అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటి పరిష్కారానికి 2020 ఆర్వోఆర్ చట్టంలో సరైన నిబంధనలు లేకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తమ ప్రభుత్వం నిబంధనలను సవరించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిందని తెలిపారు.

# వర్షాకాలంలో ప్రజల భద్రతే ప్రాధాన్యం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 22:** రాష్ట్రంలో వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి రవాణా వ్యవస్థను నిరంతరం కొనసాగించడంతో పాటు, వరదల వల్ల రహదారులు, వంతెనలు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాలకు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు సమీక్ష నిర్వహించి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు..రాష్ట్ర రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను విడుదల చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇదివరకే తాను సమీక్షించిన అంశాల మేరకు ఆర్/బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల ఆర్ అండ్ బి అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని మంత్రి సూచించారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు వర్షాకాలం ముగిసే వరకు సూపరింటెండింగ్ ఇంజినీర్ నుంచి అసిస్టెంట్ ఇంజినీర్ వరకు అన్ని స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. త్యవసర పరిస్థితులను.. ఎదుర్కొనేందుకు జేసీబీలు, ఎక్స్కవేటర్లు, టిప్పర్లు, డీ-వాటరింగ్ పంపులు, ఇసుక సంచులు, కంకర, తారు, ఆర్‌సీసీ సామగ్రి, హెచ్‌డీపీఈ పైపులు తదితర అవసరమైన పరికరాలు, సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, ముంపు ప్రమాదం ఉన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులు, కట్టల బలహీన ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రతి ప్రమాదకర ప్రాంతానికి ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ), తెలంగాణ డిజాస్టర్ ప్రివెన్షన్ అండ్ సేఫ్టీ పోర్టల్, తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,పోలీస్,రెవెన్యూ, ఇరిగేషన్,విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు దెబ్బతిన్న వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని, వరద నీరు తగ్గిన వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నష్టం జరిగిన 24 గంటల్లోపు ఫోటోలు, జీపీఎస్ వివరాలతో నష్టం అంచనా నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అత్యవసర పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఇంజినీర్లకు అప్పగించిన అధికారాల మేరకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

వరదల కారణంగా చేపట్టే పునరుద్ధరణ పనుల వ్యయాన్ని ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఎంఎఫ్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు.వర్షపాతం తీవ్రతను బట్టి రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్,ఎల్లో,ఆరెంజ్, రెడ్ కలర్-కోడ్ ఆధారిత హెచ్చరిక వ్యవస్థను అమలు చేయనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్‌పోర్ట్‌ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎమ్ఆర్‌వో , హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో/డీఆర్‌డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హస్తిన పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామన్నారు.

# ఎపిలో పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలకు సంస్థ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వర్షంతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని పేర్కొంది. రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 నాటికి రుతుపవనాల పురోగతి ఉంటుందని అంచనా వాతావరణ శాఖ వేసింది. మరోవైపు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిడుగుపాటు ముప్పు ఉన్నందున ఎట్టిపరిస్థితుల్లోనూ చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్స్, బహిరంగ ప్రదేశాల్లో నిలబడవద్దని హెచ్చరించారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సిఎం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రైలుకు ఐఆర్ఎఫ్‌సీ రుణం త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. రైల్వేమంత్రితో భేటీ ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ క్రమంలో తాజా సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ టేకోవర్, మెట్రో ఫేజ్ 2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సీ పెండింగ్ నిధులు గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య డైలాగ్ వార్ జరుగుతోన్న వేళ ఈ భేటీకి ప్రాధ్యానత సంతరించుకుంది. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఇరువురు ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపించుకుంటున్నారు. కిషన్ రెడ్డి వల్లే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్ట్ ఆగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించగా.. తన వల్ల తెలంగాణకు రావాల్సిన ఏ ప్రాజెక్ట్ ఆగిపోలేదని కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అయితే, హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ ఫేజ్ 2 అనుమతులు, పెండింగ్ నిధులపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ అరేంజ్ చేయాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు.

# ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎగువ రాష్ట్రాల చర్యల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగు అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ట్రిబ్యునల్, బోర్డులు, అంతర్రాష్ట్ర సమావేశాల్లో తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామని చెప్పారు. చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చిచెప్పారు. రైతుల సాగునీటి అవసరాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్ని అయినా తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. తెలంగాణ రైతుల హక్కులు, సాగునీటి భద్రత కోసం ప్రభుత్వం అన్ని వేదికలపై పోరాడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి బ్యాంక్‌కు ఇచ్చిన భూమిని అమ్మేసిండని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. అంతేగాకుండా ఇప్పుడు ఎస్‌బిఐ మీద పగపట్టిండని మండిపడ్డారు. అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎస్‌బీఐకి ఇచ్చిన భూమిని వేలానికి ఇచ్చిండు.. భూమిని అమ్మేసిండు. అమ్మేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టుకు వెళ్లింది. మాకు ఎకరం భూమి ఇచ్చిర్రు. ఇది కూడా ఉచితంగా ఏం ఇయ్యలేదు. మేము దాదాపు రూ.20 కోట్లు పెట్టి ఈ భూమి కొనుక్కున్నమని.. ఈ భూమి మా పొజిషన్‌లో ఉన్నది. పైసల్ పెట్టి కొన్న మా భూమి రేవంత్ రెడ్డి ఎట్లా అమ్ముకున్నడు.. అని హైకోర్టుకు పోయారన్నారు.కోర్టు వాళ్లు పైసలు పెట్టి కొన్నది నిజమే కదా ఈ అమ్మకం తప్పు అని స్టే ఇచ్చింది. ఖతం రేవంత్ రెడ్డి ఎస్‌బీఐ మీద పగపట్టిండు. ఎస్‌బీఐని నిషేధిస్తాం. ఎస్‌బీఐలో ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లు బయటకు తీసేస్తాం. ఎస్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే ఖాతాలన్ని తీసేస్తా.. అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా బ్లాక్ మెయిల్ చేస్తుండు.. రేవంత్ రెడ్డి తీరు ఎవరన్నా ప్రశ్నిస్తే పగబడ్తమన్నట్టు ఉంది. ఇవాళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే నిషేధిస్తా అంటున్నడు.. రేపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వరల్డ్ బ్యాంక్ కూడా నీ మాట వినలేదనుకో దాన్ని కూడా నిషేధిస్తా అంటాడు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక ఒక బ్యాంక్ అయితే కావాలి కదా.. ఎవరు నీకు వ్యతిరేకంగా మాట్లాడితే ఆ బ్యాంక్‌నే నిషేధిస్తా అంటే మరి ఏం చేస్తడు.. నాకో డౌటు..కొత్తగా కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెడ్తడో ఏమో.. పెట్టినా పెడ్తడు మస్త్ జమ అయినయ్ పైసలు. రేపు ఎనుముల కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెట్టినా పెడ్తరన్నారు హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

# ఒకే ఇంట్లో నలుగురు అనుమానాస్పద మృతి

## - భార్యాభర్తలతో పాటు, మరో ఇద్దరి మృతదేహాలుగా గుర్తింపు

**తొలి అక్షరం/నల్లగొండ,జూన్ 22:**

నల్లగొండ పట్టణంలోని తెలంగాణ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో నలుగురు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. మృతుల్లో భార్యాభర్తలు సుల్తాన్, హసీనా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు ఇంకా తెలియరాలేదు. నల్లగొండ ప్రకాశం బజార్‌లో సుల్తాన్ బ్యాగుల వ్యాపారం నిర్వహిస్తుండగా, హసీనా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటన ఆత్మహత్యా? లేక హత్యా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లో నలుగురు మృతిచెందడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటనా స్థలం నుంచి ఆధారాలను సేకరిస్తున్న పోలీసులు, మృతుల బంధువులు, స్థానికులను విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# యువత భవిష్యత్తును చిదిమేసే 'డ్రగ్స్' మహమ్మారిని తరిమికొడదాం

### తొర్రూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భారీ ప్రతిజ్ఞ

### ముఖ్య అతిథులుగా హాజరైన తొర్రూర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, సీఐ గణేష్, ఎస్సై మహేందర్ రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 22:** యువతను పట్టి పీడిస్తున్న మహమ్మారి మాదకద్రవ్యాలకు డ్రగ్స్ ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని తొర్రూర్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్ డిపిఓ డిఎస్పీ కృష్ణ కిషోర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం తొర్రూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తొర్రూర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. డిఎస్పీ కృష్ణ కిషోర్, సీఐ గణేష్ మాట్లాడుతూ, క్షణికానందం కోసం అలవాటు చేసుకునే మాదక ద్రవ్యాలు బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థుల జీవితాలను చీకట్లోకి నెట్టేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, కన్నవారి కలలు కరిగిపోయి కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవరచుకోవాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని సూచించారు.మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా లేదా వినియోగం చట్టప్రకారం అత్యంత తీవ్రమైన నేరమని ఎస్సై మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన జైలు శిక్షలు తప్పవని, దీనివల్ల కెరీర్ మరియు భవిష్యత్తు పూర్తిగా నాశనమవుతుందని విద్యార్థులకు వివరించారు. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు లేదా అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని అధికారులు కోరారు.కార్యక్రమం ముగింపులో పాఠశాల విద్యార్థులంతా కలిసి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు."మేము జీవితంలో ఎన్నడూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళము... మా చుట్టుపక్కల ఉన్న వారికి, స్నేహితులకు కూడా వీటి దుష్ప్రభావాల గురించి వివరిస్తూ అవగాహన కల్పిస్తాము" అంటూ డిఎస్పీ కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బందితో కలిసి ఏకగ్రీవంగా చేతులు చాచి భారీ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం

### • ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "మానసిక శారీరక ఆరోగ్యానికి యోగా" అనే అంశంపై ప్రత్యేక కార్యశాల (వర్క్‌షాప్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యోగా నిపుణులు పలాది శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. కమల మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి వ్యక్తి ప్రతిరోజూ కనీసం 40 నిమిషాల పాటు యోగాసనాలు అభ్యసించడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు యోగా నిపుణులు పలాది శ్రీనివాసులు విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలను వివరించి, ప్రాణాయామ పద్ధతులను ప్రదర్శించారు. వాత, పిత్త, కఫ దోషాలు వాటి ప్రభావాలు, నివారణకు అనుసరించాల్సిన యోగాసనాల గురించి అధ్యాపకులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే రోజువారీ జీవితంలో సులభంగా చేయగలిగే యోగాసనాలను అందరితో అభ్యసిం పజేశారు.కళాశాలకు చెందిన ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు సూర్య నమస్కారాలు, పలు కఠినమైన యోగాసనాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవిప్రసాద్, అధ్యాపకులు జి. విజయజ్యోతి, డాక్టర్ సి. శాంతి, డి. దేవయ్య, డాక్టర్ జయ కాగడలతో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా యోగా ప్రాముఖ్యత, వివిధ రకాల ఆసనాలు, ఆరోగ్య ప్రయోజనాల గురించి అనేక విషయాలు తెలుసుకునే అవకాశం లభించిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# మండల లెవెల్ టాస్క్ ఫోర్స్ మీటింగ్, స్టాఫ్ డయేరియా క్యాంప్ నిర్వహణ

### - నెక్కొండ వైద్య అధికారి రహేళ తన్వీర్, డాక్టర్ సుమన్



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెక్కొండలో వైద్యాధికారి డాక్టర్ రహేలా తన్వీర్, డాక్టర్ సుమన్ ల ఆధ్వర్యంలో 'మండల లెవెల్ టాస్క్ ఫోర్స్ మీటింగ్' జరిగినది. ఈ యొక్క సమావేశంలో భాగంగా జూన్ 16 నుండి జూలై 31 వరకు "స్టాప్ డయేరియా" క్యాంప్ నిర్వహించవలసి ఉంటుందని డయేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓ ఆర్ ఎస్ జింక్ వినియోగం గురించి తెలియపరిచారు. అదే విధంగా ఈ నెల "28 జూన్ న "పోలియోఆదివారం" పల్స్ పోలియో కార్యక్రమం. ఏర్పాటు చేయుట గురించి వివరించారు. ఈ యొక్క పల్స్ పోలియో కార్యక్రమాన్ని నెక్కొండ మండలం లోని 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు విధిగా వేయించాలని పేర్కొన్నారు. మరియు జూలై 13న "ఎన్ డి డి (నేషనల్ డి వామింగ్ డే ) నట్టల నివారణ కార్యక్రమం" 1సంవత్సరం నుండి 19 సంవత్సరం లోపు పిల్లలందరికీఏర్పాటు చేయుట గురించి కూడా వైద్యాధికారి వివరించారు. కడుపులో నులిపురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లలకు పర్సనల్ హైజిన్, అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలకు తీసుకోవలసినటువంటి ఆరోగ్య సంరక్షణ గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు విధిగా తెలియపరిచినారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వై. లావణ్య మండల ఎంపీడీవో , ఎం ఈ ఓ, బి,రవికుమార్ , అలంకాని పేట వైద్యాధికారి డాక్టర్అఖిల్ , ఎం ఎల్ హెచ్ పి డాక్టర్. రాహుల్ , పి హెచ్ ఎన్ డి .అన్న మేరీ ,హెల్త్ అసిస్టెంట్ ఎం .రవిచందర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ కే. మల్లేశం, స్టాఫ్ నర్స్ అర్చన, సి అర్ పి, ఎం.రమేష్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి.భాగ్యమ్మ నజమా బేగం మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి సహకారంతో సిసి రోడ్డు పనుల శంకుస్థాపన పనులు

### - టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పత్తిపాక లో గ్రామంలో ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవరెడ్డి నిధులనుండి 10లక్షల రూపాయలతో సర్పంచ్ లావుడ్యా సామ్య ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం లావుద్య శంకర్ ఇంటి నుండి లావుడ్యా సామీలాల్ ఇంటి వరకు సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేసిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల ప్రెసిడెంట్ లావుడియా తిరుమల్,జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజెటి బిక్షపతి, ఆవుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలిశెట్టి బాను, జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు దుడిమెట్ల రాజమౌళి, చల్లా శ్రీపాల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ చల్లా పాపి రెడ్డి, రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రాగోత్తమ్ రెడ్డి,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గరికపాటి కృష్ణ రావు,ఉపసర్పంచ్ పసునూటి యాకయ్య, పత్తిపాక గ్రామ పార్టీ అధ్యక్షులు ఉషిల్లపాటి రాజు ఎస్సీ ఉపాధ్యక్షులు ఉషిల్లపాటి సురేష్, బొల్లెబోయిన సురేష్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్,గంద్రకోటి అనిల్, దొమ్మటి నారాయణ, పసునూటి లక్ష్మి నారాయణ బానోత్ గోపి, బొమ్మెరాబోయిన నాగేష్ వార్డ్ సభ్యులు లావుడ్యా కవిత, మహేందర్ బోడ లక్ష్మన్, బానోత్ విజేందర్,లావుడ్యా తరుణ్ బాధవత్ సునీల్ బండి ఐలయ్య ఇటికలా సంజీవ బోడ చక్ర పాల్గొన్నారు.

# జూన్ 23న రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు

### ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్



**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 23:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) షాద్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానికంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ శంషాబాద్ జిల్లా కన్వీనర్ దరా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఈ నిర్ణయానికి నిరసనగా ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపునిచ్చిందని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 23 వేల పాఠశాలలను మూసివేసి, మూడు లేదా నాలుగు మండలాలకు ఒకే తెలంగాణ పబ్లిక్ స్కూల్ లేదా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు సమీపంలోనే విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, వాటి మూసివేత వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లల విద్యకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. విద్యాహక్కు చట్టం (ఆర్‌టీఈ) ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులతో పాటు టీచింగ్, నాన్-టీచింగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరారు. గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈవీ -2020) అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం మోపే విధంగా పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు నిర్వహించడం సరికాదని, వాటిని వెంటనే నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏబీవీపీ షాద్‌నగర్ నగర సంయుక్త కార్యదర్శి సంతోష్, విజయ్, నగర కార్యవర్గ సభ్యులు పవన్, రాహుల్, కూర్పకర్ తదితరులు పాల్గొన్నారు

# బొల్లెబోయిన కొమురయ్యని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

### • మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పత్తిపాక గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొల్లెబోయిన కొమురయ్య ఇటీవల అనారోగ్యం తో హాస్పిటల్ లో జాయిన్ అయి హాస్పిటల్ నుండి ఇంటి కి రాగ వారి ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల ప్రెసిడెంట్ లావుడియా తిరుమల్,జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజెటి బిక్షపతి ఆవుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలిశెట్టి బాను,జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు దూదిమెట్ల రాజమౌళి,చల్లా శ్రీపాల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ చల్లా పాపి రెడ్డి, రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రాగోత్తమ్ రెడ్డి,మాజీ విద్యా కమిటీ చైర్మన్ గరికపాటి కృష్ణ రావు, ఉపసర్పంచ్ పసునూటి యాకయ్య,పత్తిపాక గ్రామ పార్టీ అధ్యక్షులు ఉషిల్లపాటి రాజు, ఎస్సీ ఉపాధ్యక్షులు ఉషిల్లపాటి సురేష్ బొల్లెబోయిన సురేష్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ గంద్రకోటి అనిల్ లావుడ్యా రమేష్ దొమ్మటి నారాయణ పసునూటి లక్ష్మి నారాయణ బానోత్ గోపి బొమ్మెరాబోయిన నాగేష్ వార్డ్ సభ్యులు లావుడ్యా కవిత మహేందర్ బోడ లక్ష్మన్ బానోత్ విజేందర్ లావుడ్యా తరుణ్ బాధవత్ సునీల్ బండి ఐలయ్య ఇటికలా సంజీవ బోడ చక్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండలం పెరిక కుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక..




**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి:** ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల చెన్నకేశవ ఆలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. పెరిక కుల రాష్ట్ర అధ్యక్షులు ఘటిక విజయ్ కుమార్ ఆదేశానుసారం హనుమకొండ జిల్లా అధ్యక్షులు రామినేని రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల , పెంచికలపేట,కామారం,మ ల్కపేట, గ్రామాల పెరిక కులస్తుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా నీరుకుళ్ల గ్రామానికి చెందిన పోతరాజు రాజు, ప్రధాన కార్యదర్శిగా కామారం గ్రామానికి చెందిన లక్కర్స్ లింగమూర్తి, గౌరవ అధ్యక్షులుగా అక్కల కుమారస్వామి,కోశాధికారిగా మల్కపేట గ్రామానికి చెందిన అంకతి సదానందం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నీరుకుళ్ళ గ్రామానికి చెందిన పత్తిపాక చంద్రశేఖర్, ముఖ్య సలహాదారులుగా పోతరాజు ఈశ్వరయ్య, అంకతిరవి,ఉపాధ్యక్షులుగా కీత రఘు,తిప్పని అజయ్,ప్రచార కార్యదర్శిగా చిట్టి బొమ్మల తిరుపతి,సోషల్ మీడియా ఇన్చార్జిగా లక్కర్స్ రాకేష్,గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నల్లపు కోటేశ్వర్,కోశాధికారి గణేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ల ఈశ్వర్ కుమార్,ఉపాధ్యక్షులు చిట్టి బొమ్మల బిక్షపతి, మరియు వివిధ గ్రామాల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేమంతా ఉన్నాం.. స్నేహితుడి కుటుంబానికి అండగా..



**తొలి అక్షరం/రామన్నపేట 22:** తమతో కలిసి మెలిసి తిరిగిన స్నేహితుడు మృతి చెందగా.. అతని కుటుంబానికి అండగా మేమున్నామంటూ తోటి స్నేహితులు ముందుకొచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన గంగుల అమరేందర్ రెడ్డి మృతి చెందాడు. ఆపదలో ఉన్న అమరేందర్ రెడ్డి కుటుంబానికి స్నేహితులంతా కలిసి తమవంతుగా ఆర్థికసాయం అందజేసి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు.అమరేందర్ రెడ్డి గతవారం మరణించిన విషయం తెలుసుకొని నీర్నెముల ప్రాథమిక కొన్నత పాఠశాలలో 1999- 2000 ఏడవ తరగతి బ్యాచ్ స్నేహితులంతా కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. పూర్వ విద్యార్థి మృతి చెందిన విషయాన్ని వాట్సాప్ గ్రూప్ ద్వారా 1999-2000 ఏడవ తరగతి బ్యాచ్ మిత్రులకు సమాచారం చేరవేయగా అందరూ కలిసి వారికి తోచిన విధంగా ఆర్థిక సహాయం అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం ద్వారా తమ మానవత్వాన్ని చాటుకుంటూనే.. మరోవైపు ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నోముల శివ కుమార్,సుర్వి మల్లేష్ సుర్వి వీరేశం, నోముల లింగస్వామి,నెమనంది రమేష్, గంగుల నవీన్ రెడ్డి, శాంకొండ్ల శ్రవణ్,ఆవుల మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# వంజరపల్లి గ్రామ ప్రజలపై ఇంటి పన్నుల భారాన్ని తగ్గించాలి



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వంజరపల్లె గ్రామస్తుల సమస్యల పై గ్రామ పంచాయితీ కార్యదర్శికి మెమోరండాన్ని అందించారు.ఈ సందర్భంగా గ్రామ ముఖ్య నాయకులు సోమిడి శ్రీనివాస్,వార్డ్ నెంబర్ పొన్నాల ప్రతాప్,నల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సంగెం మండలం వంజరపల్లి గ్రామంలో రైతులు,రైతు కూలీలుగా గ్రామంలో ఉంటూ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు.ప్రభుత్వం ఓక వైపున ప్రజలపై పన్నుల భారం పడకుండా ఏ రకంగా తగ్గించాలనే విధంగా ఆలోచిస్తున్న క్రమంలో వంజరేపల్లి గ్రామంలో దీనికి భిన్నంగా ఇంటి పన్నులను అధికంగా వసూలు చేసే పరిస్థితి కొనసాగుతుంది.ఈ విధంగా ఉండడం వలన ప్రజలపై ఆర్థికంగా అనేకమైన బారాలతో పాటుగా ఇంటి పన్నులు బారం కూడా పడే అవకాశాలు ఉంటున్నాయి.వెంటనే గ్రామ కార్యదర్శి ఇట్టి విషయాన్ని విరమించుకొని పన్నుల భారాన్ని తగ్గించే విధంగా చూడాలని గ్రామస్తులు గ్రామ కార్యదర్శిని కోరారు.ఈ కార్యక్రమంలో కౌడగాని సాంబశివరావు,సిర్ల రవీందర్,గోనె రాజు,పొన్నాల రాజు,సోమిడి రవీందర్,గోనె రాజు,మోర్తల సమ్మయ్య,ఎరుకల కేశవరెడ్డి,పొన్నాల జనార్ధన్,గోనె రామచందర్,ఎరుకల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫారం కాలింది, కరెంట్ పోల్ కూలింది, రైతు కర్మ కాలింది

**- ఆర్కే తండా సర్పంచ్ వీరన్న నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రామన్నకుంట తండా పరిధిలో వ్యవసాయ భావులు పై ఉన్న కరెంటు పోలు మరియు ట్రాన్స్ఫర్మర్ ఖాళీ దాదాపుగా నెల 15 రోజులు అవుతున్నప్పటికీ ఏఈ, మరియు డిఈ ని కలిసిన ఫోన్ చేసినా, లైన్మెన్ లు గ్రామ సర్పంచ్ మాట కూడా లెక్క చేయకుండా రేపు, మాపు వస్తున్నాం,అంటూ రైతుల యొక్క గింజలు నాటిన తరుణంలో ఈ ట్రాన్స్ఫారం కింద ఉన్న 20 బావుల రైతులు కరెంటు అధికారుల కోసం ఎదురుచూస్తున్న నెల రోజులుగా పట్టించుకోలేని వైనం, పట్టించుకునే పరిస్థితి లేదు. వర్షాలు పడని తరుణంలో దాదాపుగా పది నుండి 20 బావుల రైతులు ఎదురుచూస్తున్న కరెంటు పోలు మరియు ట్రాన్స్ఫర్ ని నిర్మించే పరిస్థితిలో లేరు.కరెంటు లేకపోవడంతో రైతుల పరిస్థితి కన్ను లొట్టపోయి చావు దగ్గర పడ్డట్టుగా ఉంది. గతనెల రోజులుగా కరెంటు అధికారులకు లైన్మెన్ లకు చెప్పి విసిగిపోయిన సర్పంచ్ స్టేట్మెంట్ ఇవ్వడానికి సిద్ధం కావడం జరిగింది, ఇప్పటికైనా మండల విద్యుత్ అధికారులు ఏ ఈ మరియు లైన్మెన్లు స్పందించి ఎండిపోతున్న రైతుల యొక్క పత్తి మొక్కలను వారి యొక్క జీవనోపాధిని కనుమరుగు కాకుండా చూడాలంటూ మొరపెట్టుకుంటున్న పరిస్థితి ఆర్కే తండా లో ఉంది.

# గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యం

**గ్రామాభివృద్ధిలో ఉప సర్పంచుల పాత్రను బలోపేతం చేస్తాం**

**షాద్ నగర్ ఉప సర్పంచుల సంఘం నూతన జనరల్ సెక్రెటరీ జి. అభినవ్**




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఉప సర్పంచుల సంఘం నూతన జనరల్ సెక్రెటరీ జి. అభినవ్ తెలిపారు. సోమవారం ఎన్‌హెచ్-44లోని ఓ హోటల్‌లో నిర్వహించిన ఉప సర్పంచుల సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జి. అభినవ్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఉప సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు గ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ఉప సర్పంచుల పాత్రను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు ప్రజాప్రతినిధులు, ఉప సర్పంచులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# జంగాలపల్లెలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టిన పంచాయతీ సిబ్బంది



**తొలి అక్షరం/సిద్ధవటం జూన్ 22:** -మండలంలోని జంగాలపల్లె ఎస్సీ కాలనీలో సోమవారం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. అపరిశుభ్ర ప్రాంతాలను తొలగించి, మంచినీటి ట్యాంక్‌ను శుభ్రపరిచారు. పంచాయతీ సెక్రటరీ పుల్లయ్య మాట్లాడుతూ ప్రజలు మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా సహకరించాలని కోరారు. ప్రతి శుక్రవారం 'ఫ్రైడేడ్రై డే' పాటిస్తూ ఇళ్లలో నిల్వ నీటిని తొలగించి కొత్త నీటిని నింపుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చన్నారు.టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్త శారద, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కృతజ్ఞతలు




**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 22:** రామన్నపేట మండల ప్రజలందరిని వాయుకలుష్యం నుంచి ప్రజలు అనేక రోగాలబరిన పడే అవకాశం ఉందని గ్రహించి ఇక్కడ ఏర్పడనున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీనీ నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం సహకారం తో రద్దుచేయించడం జరిగింది. కావున రామన్నపేట మండల ప్రజల తరపున ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇట్టునరేందర్ మహారాజ్ గట్టుయూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు.

# బోగారం గ్రామపంచాయతీ సిబ్బందికి రక్షణగా సర్పంచ్ కునురు సాయి కుమార్ గౌడ్ వ్యక్తిగత ప్రమాద బీమా



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 22:** యాదాద్రి భువనగిరి జిల్లా మండలం రామన్నపేట గ్రామంబోగారం, ఈరోజు :గ్రామ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ, పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది భద్రత కోసం బోగారం గ్రామ సర్పంచ్ కునురు సాయి కుమార్ గౌడ్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఆయన 15 లక్షల ఉచిత వ్యక్తిగత ప్రమాద బీమా (యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్) చేయించారు.ఈ రోజు బోగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో సిబ్బందికి బీమా పత్రాలను సర్పంచ్ కునురు సాయి కుమార్ గౌడ్ స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "ఎండనక, వాననక గ్రామ పారిశుధ్యం, నీటి సరఫరా, ఇతర అత్యవసర సేవల కోసం శ్రమిస్తున్న పంచాయతీ కార్మికుల ఆరోగ్య భద్రత, సంక్షేమం మా బాధ్యత. విధి నిర్వహణలో వారికి ఎలాంటి అవాంఛనీయ ప్రమాదం జరిగినా, వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఆర్థిక భరోసా కల్పించడానికే ఈ ప్రమాద బీమా చేయించడం జరిగింది" అని పేర్కొన్నారు.సర్పంచ్ ఈ మానవతా దృక్పథంపై బోగారం గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కార్మికులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. తమ కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలిచి, ఈ బీమా సౌకర్యం కల్పించినందుకు సర్పంచ్ కునురు సాయి కుమార్ గౌడ్ కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో , పంచాయతీ కార్యదర్శి సుధా మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వదేశానికి తిరిగి వస్తున్న జననేతలకు పార్టీ శ్రేణుల ఘన స్వాగతం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 22:** విదేశీ పర్యటనలను విజయవంతంగా పూర్తిచేసుకుని స్వదేశానికి తిరిగి విచ్చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి సూరారం గ్రామ మాజీ సర్పంచ్, బాచుప్పల గ్రామ అభివృద్ధి ప్రదాత,మరియు గ్రామ తొలి సర్పంచ్ దంపతులైన బొక్క కృష్ణవేణి పురుషోత్తం రెడ్డిలకు గ్రామ ప్రజలు,అభిమానులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హృదయపూర్వక స్వాగతం పలికారు.గ్రామ అభివృద్ధికి నిరంతరం శ్రమించే ఈ దంపతులు, తమ విదేశీ పర్యటన అనుభవాలతో మన ప్రాంతానికి మరిన్ని అభివృద్ధి ఫలాలను అందించాలని ఆకాంక్షిస్తూ, మార్గమధ్యంలో ఉన్న వారికి గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా సుస్వాగతం తెలియజేశారు.


# సర్కారు బడుల మూసివేతపై ఏఐఎస్ఎఫ్ ఆగ్రహం




**విద్యాశాఖ కార్యాలయం ముట్టడితో ఉద్రిక్తత**


**విద్యార్థి నాయకుల అరెస్టులతో ఉద్రిక్త వాతావరణం**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం లక్డీకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ఎదుట భారీ ధర్నా, ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో విద్యాశాఖ కార్యాలయం పరిసరాలు నినాదాలతో మార్మోగాయి. ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ మాట్లాడుతూ.... ప్రభుత్వ విద్యకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను భారీగా తగ్గించే యోచనను ప్రభుత్వం వెంటనే విరమించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన సమయంలో పాఠశాలల సంఖ్యను తగ్గించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడట మేనని విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయకుండా అవసరమైన ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడంతో పాటు మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కఠినమైన ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యా హక్కు చట్టం-2009ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం



సీట్లను పేద విద్యార్థులకు కేటాయించి ఉచిత విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్య అందరికీ హక్కు అని, పేద విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ధర్నా అనంతరం విద్యాశాఖ కార్యాలయం ముట్టడికి యత్నించిన విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలను బలవంతంగా పోలీసు వాహనాల్లో ఎక్కించి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసుల చర్యలను విద్యార్థి నాయకులు ఖండించారు.అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను అణచివేయలేరని, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం తమ పోరాటం మరింత ఉద్ధృతంగా కొనసాగుతుందని ఆకాష్ నాయక్ హెచ్చరించారు.పేద విద్యార్థులకు న్యాయం జరిగే వరకు, ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడే వరకు ఏఐఎస్ఎఫ్ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయి విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు ఐక్యంగా పోరాటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# ఈ పాపం ఎవరిది?




**రైతు వద్ద 60 వేలు తస్కరించి పరారైన దొంగలు**

**పట్టపగలే చెలరేగిపోతున్న దుండగులు**

**సీసీ కెమెరాల లోపమే శాపమా**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 22:** వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో విత్తనాలు కొనుగోలు చేసేందుకు మండల కేంద్రానికి వచ్చిన ఒక సామాన్య రైతును దుండగులు నిలువునా ముంచారు. కంటికి రెప్పలా కాపాడుకున్న నగదును క్షణాల వ్యవధిలో దొంగిలించి ఒక రైతు కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపారు. రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన చిరబోయిన నరసింహ అనే రైతు వ్యవసాయ పనుల నిమిత్తం విత్తనాలు కొనుగోలు చేయడానికి సోమవారం మండల కేంద్రానికి వచ్చారు. విత్తనాల కొనుగోలు కోసం తన వెంట తెచ్చుకున్న 60,000 వేల రూపాయల నగదును తన ద్విచక్ర వాహనంలో భద్రపరిచారు.అయితే, ఆయనపై కన్నేసిన కొందరు గుర్తుతెలియని దుండగులు,అదను చూసి బైక్‌లో ఉన్న నగదును దొంగిలించుకొని క్షణాల్లో అక్కడి నుండి పరారయ్యారు.సమయానికి డబ్బులు చేతికందక, అటు విత్తనాలు కొనలేక,ఇటు కష్టపడి తెచ్చుకున్న సొమ్ము పోవడంతో బాధితుడు నరసింహ తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. **నిమ్మకు నీరెత్తినట్లున్న నిఘా వ్యవస్థ** ఈ దొంగతనం రామన్నపేట పట్టణంలో భద్రతా లోపాలను మరోసారి వేలెత్తి చూపుతోంది. పట్టణంలోని కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాల లోపం (పని చేయకపోవడం)వల్లే దొంగలు ఎలాంటి భయం లేకుండా చెలరేగిపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.కీలక కూడళ్లలో సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేసి ఉంటే,దొంగలను పట్టుకోవడం పోలీసులకు ఎంతో సులువయ్యేది.కానీ నిఘా వ్యవస్థ లోపించడంతో దుండగులకు భయం లేకుండా పోయింది అని స్థానిక వ్యాపారులు,ప్రజలు ఆరోపిస్తున్నారు.పగటిపూటే నడిరోడ్డుపై రైతును దోచుకున్న ఈ ఘటనతో స్థానికుల్లో ఆందోళన మొదలైంది.పోలీసులు వెంటనే స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని,నిందితులను త్వరగా పట్టుకోవాలని కక్కిరేణి గ్రామస్థులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే,పట్టణంలో నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను వెంటనే పునరుద్ధరించి,పోలీస్ పెట్రోలింగ్‌ను పెంచాలని కోరుతున్నారు.

# నర్సింహులపేట మోడల్ స్కూల్ & కాలేజీలో మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు

**• విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎస్సై వెంకన్న పిలుపు**







**తొలిఅక్షరం/నర్సింహులపేట జూన్ 22:** నర్సింహులపేట మండల కేంద్రంలోని జిల్లా మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాల వేదికగా మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నర్సింహులపేట ఎస్సై వెంకన్న తన సిబ్బందితో కలిసి ఈ సదస్సులో పాల్గొని, మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ.. విద్యార్థి దశ అనేది జీవితానికి ఎంతో కీలకమైనదని, ఈ సమయంలో చదువుపైనే పూర్తి శ్రద్ధ పెట్టాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు ఆకర్షితులైతే జీవితాలు చీకటిమయం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని, అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్కూల్, కాలేజీ పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది మరియు జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్ప్‌లైన్ సేవలపై విస్తృత అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ హెల్ప్‌లైన్ సేవలు మరింత చేరువ కావాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఐఏఎస్ అన్నారు. మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ హెల్ప్‌లైన్ నంబర్ల సమాచార బోర్డును సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, అత్యవసర సేవల హెల్ప్‌లైన్ 112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, డ్రగ్ డీ-అడిక్షన్ హెల్ప్‌లైన్ 1908 / 14446, దివ్యాంగుల హెల్ప్‌లైన్ 1800-572-8980, ట్రాన్స్‌జెండర్ హెల్ప్‌లైన్ 155326 / 14427, సీనియర్ సిటిజన్స్ హెల్ప్‌లైన్ 14567 సేవల వివరాలను ప్రజలకు తెలియజేసే సమాచార బోర్డును ప్రారంభించారు. ప్రజలకు ఈ సేవలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, మున్సిపాలిటీలలో హెల్ప్‌లైన్ నంబర్ల సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం బేటీ బచావో బేటీ పడావో (దీదీధ్రూ) కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అందజేయనున్న ప్రత్యేక టెంపరేచర్ వాటర్ బాటిళ్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... బాల్య వివాహాల నిర్మూలన సమాజం మొత్తం బాధ్యతగా భావించాలని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయడంతో పాటు అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ సేవలను వినియోగించాలని సూచించారు. బాలికల విద్య, భద్రత, సాధికారత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, జిల్లా సంక్షేమ అధికారి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి పి. సురేష్ మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్‌డబ్ల్యూఎస్) రాజేశ్వర్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలి

**• పెంచిన ఎరువుల ధరలు తగ్గించి రైతులకు ఉపశమనం కల్పించాలి**

**• రైతు భరోసా నిధులు విడుదల చేసి పంట బీమా అమలు చేయాలి**



**తొలి అక్షరం/ఏన్కూర్ జూన్ 22:** రైతులకు ఇబ్బందికరంగా మారిన యూరియా యాప్‌ను తక్షణమే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న పాత విధానంలోనే ఎరువుల పంపిణీ కొనసాగించాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్‌పై రైతులకు సరైన అవగాహన లేదని, యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవడం కష్టసాధ్యంగా మారిందన్నారు. సర్వర్ సమస్యల కారణంగా యాప్ సక్రమంగా పనిచేయడం లేదని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులకు ఎలాంటి ప్రయోజనం లేని ఈ యాప్‌ను వెంటనే రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. **వర్షాభావ పరిస్థితులపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి** ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని, ఆ పంటలకు ప్రత్యేక బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరలను తగ్గించి రైతులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరారు. **రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి** రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని, రైతు బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తాళ్లూరి రమణ, మండల నాయకులు మదినేని రమేష్, నరేష్, రామకృష్ణ, బసవయ్య, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటి తరలింపుకు చర్యలు

**రూ.. 12 కోట్ల నిధులు విడుదల... శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్**






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూన్ 22:** వరద నీటి తరలింపు ప్రక్రియకు చర్యలు చేపట్టినట్లు శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. సోమవారం పురపాలక సంఘ పరిధిలోని వివిధ ప్రాంతాలలో వరద నీటి పనులను శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోఎన్నో ఏళ్లుగా వరద నీరు కాలనీల్లో నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని వారు తమ సమస్యలపై గత పాలకుల దగ్గర మొర పెట్టుకున్న వారికి సమస్యను తీర్చే నాథుడే కరువయ్యారని అంతే కాకుండా వారికి లాభాలు కూర్చే పనులను మాత్రమే చేశారని వారి వ్యక్తిగత లాభాలకోసం ప్రజలకు ఉపయోగ పడే ఏ ఒక్క పనులు కూడా చేయలేదు అని అన్నారు. అంతే కాకుండా పట్టణ ప్రజలను గత కొన్ని సంవత్సరాలుగా వెంటాడుతున్న వాన నీటి వరద కష్టాలకు చెక్ పెట్టేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గత పాలకులు చేసిన తప్పులు, సరైన ప్రణాళిక లేని నిర్మాణాల కారణంగా స్వల్ప వర్షానికే పట్టణంలోని పలు వార్డులు, లోతట్టు ప్రాంతాలు జలమయమై ప్రజలు నరకయాతన అనుభవించే పరిస్థితి నెలకొంది. ఈ తీవ్రమైన సమస్యను అధిగమించి, ప్రజలకు శాశ్వత ఉపశమనం కలిగించడమే ధ్యేయంగా శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపారు. పట్టణంలో వర్షపు నీరు సజావుగా బయటకు వెళ్లేలా శాస్త్రీయ పద్ధతిలో అత్యాధునిక 'స్టార్మ్ వాటర్ డ్రెయిన్' (వరద నీటి కాలువల) నిర్మాణ పనుల కోసం ప్రాధాన్యతనిస్తూ, ఏకంగా రూ..12 కోట్ల భారీ నిధులను విడుదల చేయుటకు తెలిపారు .గతంలో పాలకులు ఓట్ల రాజకీయం కోసమే తప్ప, పట్టణ ప్రణాళికను పూర్తిగా విస్మరించారని, ఆ తప్పుల ఫలితాన్నే ప్రజలు అనుభవిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఈ రూ. 12 కోట్ల నిధులతో పట్టణంలోని ప్రధాన వరద ప్రభావిత ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించి, వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా నేరుగా బయటకు వెళ్లేలా పటిష్టమైన చర్యలు చేపట్టనున్నారు. కావున మానుకోట పట్టణ ప్రజలు దీనిని గమనించాలని కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదల ప్రయోజనాల కోసమే ఈ రేవంత్ సర్కార్ కట్టుబడి ఉందని దీన్ని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్మన్ గూగులోత్ జ్యోతి రమేష్,స్థానిక వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్, కౌన్సిలర్లు బోళ్ల రాజు, అంబాల శివ, డిఈ ఉపేందర్ పాల్గొన్నారు.

# వికలాంగుల పట్ల మానవతా దృక్పథంతో స్పందించిన జిల్లా కలెక్టర్

**- నలుగురు వికలాంగులకు రూ.2 లక్షల తక్షణ ఆర్థిక సాయం అందజేసిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



**తొలి అక్షరం/తిరుపతి జూన్ 22:-** మానవతా దృక్పథంతో స్పందించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, కరకంబాడి సమీపంలోని బీసీ కాలనీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన నలుగురు వికలాంగులకు రూ. 2 లక్షల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో గంప పరశు రామయ్య గంప మునెమ్మ దంపతుల సంతానం అయిన గంప చంద్రశేఖర్, గంప రాజేశ్వరి, గంప రవి మరియు అదే కుటుంబానికి చెందిన దేరంగుల వీరభద్ర అను వారు తమ దయనీయ పరిస్థితిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కుటుంబంలో నలుగురు సభ్యులు మానసిక, శారీరక వికలాంగులుగా బాధపడుతున్న నేపథ్యంలో ఆర్థిక సహాయం కావాలని కోరారు. వారి పరిస్థితిని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, తక్షణ సాయంగా రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. ఈ ఆర్థిక సహాయం గంప చంద్రశేఖర్, గంప రాజేశ్వరి, గంప రవి, దేరంగుల వీరభద్ర అనే నలుగురు వికలాంగులకు అందించారు. ఈ పరిస్థితిని గుర్తించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మానవతా దృక్పథంతో వెంటనే సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నలుగురు వికలాంగులకు పెన్షన్, సదరం సర్టిఫికెట్ లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు , జనతా సేవా మిత్ర హెల్పింగ్ హాండ్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి కార్యవర్గ సభ్యునిగా నియామక పత్రం అందుకున్న మామిండ్ల సురేష్



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** డి సి సి కార్యవర్గ సభ్యునిగా నియమితులైన మామిండ్ల సురేష్ ఈ రోజు నియామక పత్రం అందుకున్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డిల చేతుల మీదుగా కార్యవర్గ సభ్యునిగా నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా డీసీసీ సభ్యులు మామిండ్ల.సురేష్ మాట్లాడుతూ...పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నాకు ఈ సువర్ణ అవకాశం లభించిందని,నేను ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కష్టాలను తీరుస్తూ,డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు.రానున్న రోజుల్లో ఇంకా మరింత పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తానని ప్రతి కార్యకర్త ని కంటికి రెప్పలా చూసుకుంటానని నాకు ఈ పదవి రావడం వెనక శాయంపేట ప్రజల ఆదరాభిమానాలు ఉన్నాయని పార్టీ అధిష్టానం ఎప్పుడు పిలిచినా ఏ పని చెప్పినా ప్రజా సమస్యల నిర్మూలన కోసం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.

# అర్జీలు తక్షణమే పరిష్కరించాలి

## అలసత్వం చేస్తే ఉపేక్షించేది లేదు...

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూన్ 22:** ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నితీష్ , జిల్లా అధికారులు, అన్ని విభాగాల సిబ్బందితో కలిసి కలెక్టర్ స్నేహ శబరిష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా వ్యాప్తంగా ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబంధిత విభాగానికి సిఫారసు చేయాలని అన్నారు.భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పెన్షన్లు, పంచాయతీరాజ్, మున్సిపల్ సంబంధిత విభాగాలపై అధిక శాతం దరఖాస్తులు వస్తున్నా యని, జిల్లా కలెక్టరేట్ తో పాటు, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయలు తొర్రూరు డివిజన్, మహబూబాబాద్ డివిజన్ పరిధిలో కూడా ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు వేగంగా, సత్వర సేవలను అందించాలనే ప్రధాన లక్ష్యంతో పారదర్శకంగా దరఖాస్తులను ఆన్లైన్ చేసి విభాగాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం గార్ల మండలం కోట్యా నాయక్ తండాకు చెందిన దారావత్ నరసింహ తన భూమికి సంబంధించి సర్వే ల్యాండ్ రికార్డు వారికి దరఖాస్తు చేసుకున్నానని ఇంతవరకు తన భూమిని సర్వే చేయలేదని తన భూమిని సర్వే చేసి న్యాయం చేయాలని కోరారు.మహబూబాబాద్ మండలం వి.ఎస్.లక్ష్మీపురం కు చెందిన ఆనంద్ తనకున్న వ్యవసాయ భూమి హోల్డ్ లో ఉందని అట్టి హోల్డ్ లో నుండి తీసివేసి తనకు న్యాయం చేయాలని కోరారు.మరిపెడ మండలం లక్ష్మా తండ గ్రామానికి చెందిన లునావత్ సుక్కీ తాను గతంలో లక్ష్మా తండ లో అంగన్ వాడీ ఆయా గా పనిచేశానని, తాను ఇప్పుడు పదవ తరగతి పాసై ఉన్నానని అదే కేంద్రంలో ఖాళీగా ఉన్న అంగన్ వాడీ టీచర్ గా తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరారు.అన్ని కలిపి జిల్లా వ్యాప్తంగా ఈరోజు ( 172 ) దరఖాస్తులు వచ్చాయని సంబంధిత విభాగాలకు పంపి చర్యలు తీసుకొనుటకు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర, పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ట్రైబల్, ఎస్సీ, కార్పొరేషన్ అధికారులు దేశీ రామ్ నాయక్, శ్రీనివాసరావు, జిల్లా వైద్య అధికారి డాక్టర్ రవి రాథోడ్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పేదల పక్షంగా నిలవాలి...

## - సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయ సారథి రెడ్డి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూన్ 22:** రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షముగ నిలవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి రెడ్డి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక అనంతరం మోడల్ స్కూల్ వద్ద 163 సర్వేనెంబర్ లో సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలు చేస్తున్న భూ పోరాట కేంద్రం వద్ద నేడు పెద్ద ఎత్తున రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీస్ అధికారులు సిబ్బంది మోహరించారు ఈ సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలు ఆందోళన చేశారు. అధికారులు మా పేదల గుడిసెల జోలికి రావొద్దు అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆందోళనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేదలు వేసిన గుడిసెలు కూల్చదని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో వందలాదిమంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని గత ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని మోసం చేసిందని కిరాయిలు కట్టలేక సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో భూ పోరాటం చేసుకొని గుడిసెలు వేసుకున్న మాకు అన్యాయం చేయొద్దని అన్నారు. అక్కడికి వచ్చిన రెవెన్యూ మున్సిపల్ పోలీస్ అధికారులను అభ్యర్థించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో వందలాది ఎకరాలు భూ బకాసురులు రియల్ ఎస్టేట్ దారులు ఆక్రమించుకుంటున్న అధికారులు పట్టించుకోవడంలేదని అవి వారికి కనపడతలేవా అని పేదలు వేసుకున్న గుడిసెలు మాత్రమే అధికారులకు కనబడుతున్నాయని అన్నారు ముఖ్యంగా సిపిఐ మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద గుడిసె వాసులకు అండగా నిలవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది సిపిఐ ఆధ్వర్యంలో భూపోరాటం నిర్వహించి గుడిసెలు వేసుకొని ఉంటున్నారని వారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడిసెలు వేసుకున్న వారందరికీ ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఇంటి అద్దెలు కట్టలేక సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం ద్వారా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ఎంపీ అండగా ఉండి పట్టాలు ఇవ్వాలని అదేవిధంగా ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, 18 వ వార్డు కౌన్సిలర్ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, పట్టణ సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మామిళ్ల సాంబలక్ష్మి, మండల కార్యదర్శి తండ సందీప్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెలుగు శ్రావణ్, మేక వీరన్న,ఎండి ఫాతిమా, భానోత్ లింగ్య నాయక్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, కూరాకుల పాల్, గుడిసె వాసులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ కార్మికుల పిల్లలకు అక్షరాభ్యాసం

## ఎంఈవో మనోహర్ కృషితో 60 మంది చిన్నారులకు విద్యా వెలుగులు

## పాతూరి వెంకటరావు సహకారంతో విద్యా వాలంటీర్ నియామకం, విద్యా సామగ్రి పంపిణీ







**తొలి అక్షరం/షాద్ నగర్ జూన్ 23:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో గల ఎంపీ శేషయ్య నగర్ పౌల్ట్రీ కాంప్లెక్స్‌లో ప్రభుత్వం చేపట్టిన "బడిబాట" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) మనోహర్ ఆధ్వర్యంలో, పౌల్ట్రీ రైతులు, కార్మిక సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పౌల్ట్రీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించే దిశగా కీలక అడుగు పడింది.గత వారం రోజులుగా ప్రత్యేక సర్వే నిర్వహించి సుమారు 60 మంది చిన్నారులను గుర్తించిన విద్యాశాఖ అధికారులు, వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీ శేషయ్య-నాగరత్నమ్మ కమ్యూనిటీ హాల్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, బ్యాగులు, పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, ప్రముఖ సామాజికవేత్త, పౌల్ట్రీ ఫెడరేషన్ నాయకుడు పాతూరి వెంకటరావు, కార్మిక నాయకుడు పినపాక ప్రభాకర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తిరుమలయ్య, నర్సింలుగౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈవో మనోహర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం ద్వారా పౌల్ట్రీ కార్మికుల పిల్లలను విద్యాబాట పట్టించడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే 60 మంది చిన్నారులను గుర్తించామని, ఇంకా సుమారు 20 మంది పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పిల్లల విద్యాభివృద్ధి కోసం పౌల్ట్రీ ఫెడరేషన్ నాయకుడు పాతూరి వెంకటరావు ముందుకు వచ్చి ఒక విద్యా వాలంటీర్‌కు నిరంతరాయంగా వేతనం చెల్లించేందుకు అంగీకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే విద్యా సామగ్రి అందించడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కార్మిక సంక్షేమ సంఘం నాయకుడు పినపాక ప్రభాకర్ సహకారం ఎంతో కీలకమైందని కొనియాడారు.పౌల్ట్రీ ఫెడరేషన్ నాయకులు, సామాజికవేత్త పాతూరి వెంకటరావు మాట్లాడుతూ, కార్మికుల పిల్లలకు విద్య అందించే ఈ కార్యక్రమం తమ కాంప్లెక్స్‌లో జరగడం ఆనందంగా ఉందన్నారు. విద్యా రంగానికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ కొనసాగుతాయని తెలిపారు. ఎంఈవో మనోహర్ విజ్ఞప్తి మేరకు ఒక విద్యా వాలంటీర్‌కు వేతనం అందించడంతో పాటు పిల్లలకు అవసరమైన విద్యా సామగ్రి అందించనున్నట్లు చెప్పారు.మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ మాట్లాడుతూ, కార్మికుల పిల్లల భవిష్యత్తు కోసం ఆర్థిక సహాయం అందిస్తున్న వెంకటరావును అభినందించారు. విద్యాదానం అన్నిదానాలకంటే గొప్పదని పేర్కొన్నారు. గతంలో కూడా పేద విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి చదువులు కొనసాగించేలా చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎంఈవో మనోహర్, ఉపాధ్యాయ సంఘాలు, కార్మిక సంఘాల నాయకులను అభినందించారు.వైస్ చైర్మన్ అందే మోహన్ మాట్లాడుతూ, పౌల్ట్రీ రైతుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. విద్యాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్మిక సంక్షేమ సంఘం నాయకులు పినపాక ప్రభాకర్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింలుగౌడ్, ఫరూక్‌నగర్ మండల కార్యదర్శి బిజిలి సత్యం, టీయూపీఎస్ నాయకులు సురేష్ గౌడ్, సత్యం, పీఆర్టీయూ నాయకులు అంజనాయక్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విష్ణు, తిరుమలయ్య, సీఆర్పీలు రాధాకృష్ణ, భాగ్యలక్ష్మి, నాగమణి, ఉష, పాండు, పౌల్ట్రీ రైతులు బండారుపల్లి నాగేశ్వరరావు, మక్కపాటి సతీష్, కొత్త ప్రభాకర్, నువ్వుల నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, కొర్రపాటి శ్రీను, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హనుమకొండ డిసిసి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

## నియామక పత్రాల అందజేత

## అధికారిక ప్రమాణ స్వీకారం


## పూర్వ అధ్యక్షునికి ఘన సన్మానం

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ డి సి సి నూతన కార్యవర్గం,మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ కార్యదర్శి మీనాక్షీ నటరాజన్ లు హాజరైనారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన డీసీసీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభంలో ముఖ్య అతిథులు,జిల్లా అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ అభివృద్ధికి సుదీర్ఘకాలం పాటు విశేష సేవలు అందించిన మాజీ డిసిసి అధ్యక్షులు, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శాలువా కప్పి,పూలమాలలతో అత్యంత ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన జిల్లా కార్యవర్గ సభ్యులకు,మండల అధ్యక్షులకు టిపిసిసి అధ్యక్షులు,ఎఐసిసి ఇంచార్జి చేతుల మీదుగా అధికారిక నియామక పత్రాలను అందజేశారు.అనంతరం హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన బాధ్యతలు స్వీకరించిన సభ్యులందరితో క్రమశిక్షణ,పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసేవ చేస్తామని అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ...అధిష్టానం నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను ప్రతి ఒక్కరూ ఒక కర్తవ్యంగా భావించాలని పిలుపునిచ్చారు.ప్రజా ప్రభుత్వ సంక్షేమ,వినూత్న పథకాలను క్షేత్రస్థాయిలోకి,ప్రతి ఇంటి గుమ్మంలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా సరికొత్తగా ఏర్పాటైన ఈ నూతన బలమైన కమిటీ శ్రమించనుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బి ఎల్ ఎ సదస్సు ఇంచార్జ్,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు రియాజ్,కుసురు పాషా,డీసీసీ అధ్యక్షులు అయూబ్,టీపీసీసీ ఉపాధ్యక్షులు,ప్రధాన కార్య దర్శిలు దుద్దిళ్ల శ్రీనివాస్,నమిండ్ల శ్రీనివాస్,భట్టి శ్రీనివాస్ రావు,బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఇ.వి.శ్రీనివాస్ రావు,పార్టీ ప్రజా ప్రతినిధులు,జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అనుమతి రెండు అంతస్తులకే... కట్టడాలు మాత్రం ఆరు ఫ్లోర్లు!



**'జీరో సెట్‌బ్యాక్'తో అగ్నిగుండాలుగా మారుతున్న రాజీవ్ గాంధీ నగర్, హైదర్ నగర్!**

**నిబంధనల ఉల్లంఘనల పర్వం... రెండు అంతస్తుల అనుమతితో ఆరు అంతస్తుల భారీ భవనాలు!**

**ఇంచు స్థలం కూడా వదలకుండా కట్టడాలు... గాలి, వెలుతురు లేక నరకప్రాయంగా మారుతున్న గల్లీలు!**

**నిమ్మకు నీరెత్తినట్లు నగర ప్రణాళికా విభాగం... అక్రమ నిర్మాణాలపై కళ్లు మూసుకున్న క్షేత్రస్థాయి యంత్రాంగం!**

**పొంచి ఉన్న అగ్ని ప్రమాదాల ముప్పు... క్షణాల్లో బూడిదయ్యే ప్రమాదంలో పక్కపక్కనే ఉన్న వందలాది ప్రాణాలు!**

**ఇరుకైన సందులతో స్తంభించిన రక్షణ చర్యలు... ప్రమాదం జరిగితే ఫైర్ ఇంజన్ కూడా వెళ్లలేని భయానక పరిస్థితి!**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూన్ 22:** మహానగరంలో కాంక్రీట్ అడవులు నానాటికీ విస్తరిస్తున్నాయి. అయితే ఈ భవనాల వెనుక, చట్టాన్ని చుట్టేస్తూ సాగుతున్న కొన్ని ప్రమాదకరమైన అక్రమ కట్టడాల దందా సామాన్య ప్రజల ప్రాణాలను ఫణంగా పెడుతోంది. కూకట్‌పల్లి శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్, హైదర్ నగర్, గోకుల్ ప్లాట్స్, వసంత నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం జరుగుతున్న భవన నిర్మాణాల తీరు చూస్తుంటే భవిష్యత్తులో ఎంతటి పెను ప్రమాదం ముంచుకొస్తోందో అర్థమవుతోంది. నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో భద్రతా ప్రమాణాలు పాటించకుండా నిర్మిస్తున్న ఈ భవనాలు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. **అనుమతులు ఒకలా... నిర్మాణాలు మరోలా!** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక ప్రాంతంలో నివాస భవనం నిర్మించాలంటే అక్కడున్న రోడ్డు వెడల్పు, భూమి వైశాల్యాన్ని బట్టి నగరపాలక సంస్థ (జీహెచ్‌ఎంసీ) అనుమతులు మంజూరు చేస్తుంది. సదరు వివాదాస్పద ప్రాంతాల్లో చాలా చోట్ల కేవలం గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్తులు (++2) కట్టుకోవడానికి మాత్రమే చట్టబద్ధమైన అనుమతి ఉంది. అంటే ఆ పునాది బలం కేవలం రెండు అంతస్తుల బరువును మోయడానికే సరిపోతుంది. కానీ ఇక్కడ కొందరు బిల్డర్లు, భూస్వాములు నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి, ఏకంగా ఐదు నుంచి ఆరు అంతస్తుల భారీ భవనాలను నిర్మిస్తున్నారు. పునాది సామర్థ్యానికి మించి ఇలా అంతస్తులు పెంచుకుంటూ పోవడం వల్ల ఈ భవనాలు ఎంతవరకు సురక్షితం అనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. **'సెట్‌బ్యాక్' నియమాలు శూన్యం... పొంచి ఉన్న అగ్ని ప్రమాదం!** ఈ నిర్మాణాలలో అత్యంత భయానకమైన విషయం ఏమిటంటే... భవన నిర్మాణ నిబంధనలలో అత్యంత కీలకమైన 'సెట్‌బ్యాక్' (భవనాల మధ్య ఉంచాల్సిన కనీస ఖాళీ స్థలం) నియమాలను పూర్తిగా గాలికొదిలేశారు. నిబంధనల ప్రకారం ఒక బిల్డింగ్‌కు, మరో బిల్డింగ్‌కు మధ్య అత్యవసర సమయాల్లో మనుషులు తిరగడానికి, గాలి, వెలుతురు రావడానికి కచ్చితమైన గ్యాప్ వదలాలి. కానీ ఇక్కడ ఏమాత్రం ఖాళీ స్థలం వదలకుండా, ఒక బిల్డింగ్ గోడకు మరో బిల్డింగ్ గోడను ఆనించి మరీ పక్కపక్కనే అక్రమంగా నిర్మించేస్తున్నారు. ఇలాంటి 'జీరో సెట్‌బ్యాక్' భవనాలలో రేపు



పొరపాటున ఏ ఒక్క ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వల్ల గానీ, సిలిండర్ పేలి గానీ అగ్నిప్రమాదం సంభవిస్తే... ఆ మంటలు క్షణాల వ్యవధిలో పక్కన ఉన్న అన్ని బిల్డింగ్‌లకు దావానలంలా పాకేస్తాయి. అంతకంటే భయంకరమైన విషయం ఏంటంటే, ప్రమాదం జరిగినప్పుడు బిల్డింగ్‌లోని ప్రజలు ప్రాణాలు కాపాడుకోవడానికి బయటకు పరిగెత్తే దారి కూడా ఉండదు. ఇరుకైన సందులు, గాలి ఆడని గదుల వల్ల లోపల ఉన్నవారు ఊపిరాడక బిల్డింగ్‌లోనే అంతమైపోయే ప్రమాదం పొంచి ఉంది. కనీసం మంటలు ఆర్పడానికి వచ్చే అగ్నిమాపక వాహనాలు (ఫైర్ ఇంజన్స్) లోపలికి రావడానికి కూడా ఇక్కడ ఇంచు స్థలం లేదు. ఇంతటి తీవ్రమైన ప్రాణాపాయ ముప్పు కళ్లముందు కనిపిస్తున్నా, ఈ అక్రమాలను నిరోధించాల్సిన వ్యవస్థలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. **అధికారుల పర్యవేక్షణ లోపం... బాధ్యులెవరు?** సాధారణంగా ఒక సామాన్య మధ్యతరగతి వ్యక్తి తన ఇల్లు కట్టుకుంటూ పొరపాటున నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే చర్యలు తీసుకునే నగర ప్రణాళిక (టౌన్ ప్లానింగ్) విభాగం, ఇంత పెద్ద ఎత్తున ఆరు అంతస్తులు లేస్తున్నా ఎందుకు క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు తీసుకోవడం లేదనేది స్థానికులను వేధిస్తున్న ప్రశ్న. కింది స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి అధికారుల వరకు నిరంతరం తనిఖీలు చేయాల్సిన బాధ్యత ఉంది. క్షేత్రస్థాయిలో ప్రతి నిర్మాణాన్ని పరిశీలించి, అనుమతికి మించి కడితే వెంటనే పనులు నిలిపివేయాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) లపై ఉంటుంది. అలాగే సర్కిల్ పరిధిలో ఇలాంటి ఉల్లంఘనలు జరిగితే డెప్యూటీ కమిషనర్ మరియు హైడ్రా వంటి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ విభాగాలు తనిఖీలు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. **కాలకూట విషంగా మారుతున్న నివాస ప్రాంతాలు:** ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా, కనీస సెట్‌బ్యాక్‌లు వదలకుండా కడుతున్న ఈ భవనాలు ఎప్పుడు కూలిపోతాయో, ఎప్పుడు అగ్నిగుండాలుగా మారుతాయో తెలియక పక్కనే ఉన్న చిన్న ఇళ్ల ప్రజలు ప్రాణాలు చేతిలో పెట్టుకుని బతుకుతున్నారు. ఇరుకైన రోడ్లు ఉండే ఈ ప్రాంతాల్లో ఇలా ఆరు అంతస్తుల భవనాలు నిర్మించడం వల్ల భవిష్యత్తులో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోతుంది,

తాగునీటి పైపులైన్లపై ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, భవిష్యత్తులో ఎలాంటి ఊహించని విపత్తులు జరగకముందే... ప్రభుత్వ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాలతో రాజీవ్ గాంధీ నగర్, హైదర్ నగర్, గోకుల్ ప్లాట్స్, వసంత నగర్ లలో క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలి. అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మరియు ఇందుకు సహకరించిన సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# కన్నతల్లి మరణంతో విషాదంలో కేజికేఎస్ ఎంవీ రమణ..

**అంతిమ సంస్కారాల్లో గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్**

**తల్లిని కోల్పోవడం జీవితంలో అత్యంత విషాదకరమైన క్షణం- సమ్మిగౌడ్ చిలువేరు**

**కమలమ్మ పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని రాష్ట్ర, జిల్లా ప్రముఖుల నివాళి..**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూన్ 22:** మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలో కేజీకేఎస్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర అన్ని కుల సంఘాల కన్వీనర్ మేకపోతుల వెంకటరమణ (ఎంవీ రమణ) మాతృమూర్తి మేకపోతుల కమలమ్మ అంత్యక్రియలు ఆమె సొంత భూమిలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విషాద వాతావరణంలో నిర్వహించారు. సుప్రజ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కమలమ్మ కన్నుమూసిన విషయం తెలిసిన వెంటనే మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ చిలువేరు వారి కుటుంబంతో ఉన్న అనుభందాన్ని గుర్తుచేసుకొని ఆవేదధన వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ రోజు ఉదయం గొల్లచర్ల చేరుకొని వీఎం రమణ తల్లీ కమలమ్మ గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన సమ్మిగౌడ్ వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని వేడుకున్నారు ..ఈ సందర్భంగా మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ జన్మనిచ్చి, పెంచి, జీవితానికి మార్గదర్శకురాలైన తల్లిని కోల్పోవడం ఏ బిడ్డకైనా భరించలేని వేదన అని పేర్కొన్నారు. తల్లి ప్రేమ, త్యాగం, ఆప్యాయతలకు ప్రపంచంలో ప్రత్యామ్నాయం లేదని, మాతృమూర్తి లేని లోటు జీవితాంతం వెంటాడుతుందని అన్నారు. కుటుంబాన్ని ఏకతాటిపై నిలబెట్టి పిల్లల భవిష్యత్తు కోసం తన జీవితాన్నే అంకితం చేసిన కమలమ్మ మరణం అత్యంత బాధాకరమని



ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నుండి ఈరోజు, రాష్ట్ర స్థాయి వరకు ఎంవీ రమణ ఎదుగుదల లో తన తల్లి గారి తోడ్పాటు ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు.. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సుప్రజ హాస్పిటల్ ఎండీ విజయ్ కుమార్ గౌడ్, కేజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర గౌడ సంఘాల అధ్యక్షులు ఐలి వెంకన్న, విజయకుమార్, గోపా రాష్ట్ర అధ్యక్షులు సాయన్న గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, సమ్మెట వెంకన్న, గొర్రె వెంకన్న, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు గౌని వెంకన్న, యమగాని వెంకన్న, బబ్బురు ఉప్పలయ్య, మోడెం వెంకటేశ్వర్లు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ కుల సంఘాల రాష్ట్ర,






జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, కేజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాతృమూర్తి కమలమ్మకు నివాళులు అర్పించారు.


# ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన !

ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. చినుకు పడడమే కష్టంగా మారింది. నైరుత ప్రవేశించినా చుక్కనీరు చిక్కలేదు. భూములు తడవలేదు. వ్యవసాయం పూర్తిగా పడకేసింది. నదులు నోరెళ్లబెట్టాయి. భూగర్భజలాలు అడుగంటాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సాగు ఎలా ఉన్నా తాగునీటికి తీవ్ర కటకట ఏర్పడేలా ఉంది. కృష్ణా,గోదావరి నదులు వట్టిపోయాయా అన్నట్లుగా మారాయి. ఈ పాటికి గోదావరిలో ఎగువ నుంచి నీరు వచ్చేది. దీంతో సాగు సాగేదెలా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో పంటల ఎంపికపై తీసుకునే నిర్ణయాలు విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని వాతావరణ శాఖ తెలియచేస్తోంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై ప్రభావం ఎంత మేరకు ఉంటుందన్న చర్చ సాగుతోంది. అయితే వాతావరణ పరిస్థితులు నిరంతరం మారుతుంటాయని, రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితిలో మెరుగుదల సంభవించే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ రైతాంగం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మృగశిర కార్తెతో పాటు ఖరీఫ్ సీజన్‌పై ఆశలు పెట్టుకుంది. జూన్ తొలి వారం నుంచే నాగలి పట్టి, నారుమళ్లు పోసి, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. అయితే సాధారణంగా కనిపించే నైరుతి వర్షపాత చురుకుదనం ఈసారి అనేక ప్రాంతాల్లో కనిపించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. వాతావరణ మార్పుల కారణంగా నైరుతి రుతుపవనాల పురోగతిపై ప్రభావం చూపుతున్నాయి. భారత వాతావరణ శాఖకు సంబంధించిన గణాంకాలను ఉటంకిస్తూ ప్రచురితమైన నివేదికల ప్రకారం, వ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. దేశంలోని పలు రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలోనూ వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం



సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్య మవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది. వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక, శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుకూల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. అందుకే ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

# నా కెరీర్‌కు థియేటరే పునాది..
## : విజయ్ దేవరకొండ



ప్రముఖ టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తన నటన ప్రస్థానం గురించి, కెరీర్ తొలినాళ్లలోని అనుభవాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నటనపై తనలో ఆసక్తిని పెంచడంలో, తనను తాను నటుడిగా తీర్చిదిద్దుకోవడంలో థియేటర్ (రంగస్థలం) కీలక పాత్ర పోషించిందని ఆయన వెల్లడించారు. తన కెరీర్‌కు థియేటర్ అనుభవమే బలమైన పునాది వేసిందని స్పష్టం చేశారు.

తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ విజయ్ మాట్లాడుతూ.. "కెరీర్ ప్రారంభంలో ఫలానా ప్రాజెక్ట్ చేయాలని ఎంచుకునే అవకాశం నాకు లేదు. ఏ పని దొరికినా, ఏ వేదిక దొరికినా దాన్ని సద్వినియోగం చేసుకోవాలనే తపన మాత్రమే ఉండేది. నా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, నా ప్రతిభను ప్రజలకు చూపించడానికి ఏదో ఒక అవకాశం కావాలి అనుకునేవాడిని" అని వివరించారు.

చిన్న వయసులోనే తనలోని శక్తిని సరైన మార్గంలో పెట్టేందుకు రంగస్థలం ఎంతగానో దోహదపడిందని విజయ్ తెలిపారు. నటుడిగా, వ్యక్తిగా తనను తీర్చిదిద్దడంలో థియేటర్ పాత్ర ఎంతో ఉందని అన్నారు. థియేటర్ మనలోని బంధనాలను తెంచి, మనకు స్వేచ్ఛను ఇస్తుందని, నటుడిగా పూర్తిగా విముక్తి కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇక, విజయ్ కెరీర్ విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తన భార్య, నటి రష్మిక మందన్నతో కలిసి 'రణబాలి' అనే పీరియాడిక్ డ్రామాలో నటిస్తున్నారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న మూడో చిత్రమిది. వివాహం తర్వాత వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనుండటం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. 1850ల నాటి వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. చరిత్ర పుస్తకాల్లోకి ఎక్కని, బ్రిటిష్ వారు తప్పుగా చిత్రీకరించారని ఆరోపణలున్న కొన్ని ఘటనలను ఈ సినిమా వెలుగులోకి తీసుకురానుందని సమాచారం. ఈ చిత్రంతో పాటు 'రౌడీ జనార్దన', 'ఎణ × శౌర్యువ్ (వర్కింగ్ టైటిల్)' అనే మరో రెండు ప్రాజెక్టులు కూడా విజయ్ చేతిలో ఉన్నాయి.

# బాలకృష్ణ- కొరటాల కాంబో
## 25న షూటింగ్ ప్రారంభానికి ముహూర్తం





బాలకృష్ణ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఎన్‌బికె 112'గా ప్రచారంలో ఉంది. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తాజాగా ఆ వివరాలను చిత్రబృందం పంచుకుంది. జూన్ 25న వెంకటపాలెంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ సినిమా ప్రారంభోత్సవం జరగనుంది. ముఖ్య అతిథులుగా మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేశ్ హాజరు కానున్నారు. మే నెలలో ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. 'అధికారానికి ఉద్దేశం తోడైతే.. అది ఉద్యమంగా మారుతుంది' అనే పవర్‌ఫుల్ కొటేషన్‌తో టీమ్ దీనిపై అంచనాలు పెంచేసింది. కొరటాల శివ మార్కు సామాజిక సందేశంతో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలయ్య.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ – గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. కాజల్ కథానాయికగా నటిస్తుండగా.. మంచు మనోజ్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ఈ రెండు సినిమాలను బాలకృష్ణ ఒకేసారి పూర్తి చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

---------------



# ప్రేక్షకుల దృక్కోణం మారింది
## అందుకే జాగ్రత్తలు తీసుకుంటున్నా: సాయిదుర్గా తేజ్

సాయి దుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్.కె.పి దర్శకత్వంలో రానుంది. ఈ సినిమా విడుదల ఆలస్యం కావడంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. తాజాగా ఈ ఆలస్యంపై సాయి దుర్గా తేజ్ స్పందించారు. సినిమాల ఎంపికలో తాను ఎందుకు ఇంత సమయం అవసరమవుతోందో వివరించారు. ప్రస్తుతం ప్రేక్షకులు ఓటీటీల్లో ఎన్నో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు వీక్షిస్తున్నట్లు తెలిపారు. అన్ని జానర్‌లలోని కంటెంట్ గురించి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రేక్షకుల ఆలోచనల్లో మార్పు వచ్చిందని అందుకే తన సినిమాల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాళ్లను మెప్పించాలంటే కథల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించక తప్పదన్నారు. అందుకే కాస్త సమయం పడుతోందని స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తన సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా శ్రమిస్తున్నట్లు గతంలో సాయి దుర్గా తేజ్ తెలిపారు. దర్శకుడు రోహిత్ విజన్ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా తన కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని చెప్పారు.

# చీరకట్టులో కూడా గ్లామర్ కి సరికొత్త నిర్వచనం..



సినిమా తెరపై అందాలు ఆరబోయడంలో తన తర్వాతే ఎవరైనా అనే రేంజ్ లో గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. 1996 ఆగస్టు 5 కర్ణాటక రాష్ట్రం హసన్ జిల్లాలోని తుమకూరులో జన్మించింది. అక్కడే బిషప్ సార్జెంట్ స్కూల్లో స్కూల్ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన ఈమె.. ఆ తర్వాత జ్యోతి నివాస్ కాలేజీలో ప్రీ ఇన్ కోసం బెంగళూరుకి వెళ్ళింది. ఫ్రీ స్టైల్ , బెల్లీ, వెస్ట్రన్ తో సహా వివిధ నృత్య రూపాలలో శిక్షణ కూడా అందుకున్న ఈమె.. క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగళూరు పోటీ కోసం ఆడిషన్ కూడా చేయబడింది. అంతేకాదు 2014లో మిస్ ఫ్రెష్ ఫేస్ పోటీలలో రన్నరప్ గా నిలిచి అందరిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ.ఈ పోటీలలో రన్నరప్ గా నిలిచిన తరువాతే దర్శకుడు మహేష్ బాబు ఈమెను గుర్తించి.. ఈమెకు సినిమాలలో అవకాశాన్ని కల్పించారు. అలా 2016 లో వచ్చిన క్రేజీ బాయ్ అనే చిత్రం ద్వారా కన్నడ సినీ పరిశ్రమకు పరిచయం అయింది. 2016 నుండి సుమారుగా 2022 వరకు కన్నడలోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన ఆషిక తొలిసారి పట్టతు అరసన్ అనే తమిళ చిత్రం ద్వారా తన నటన జీవితాన్ని విస్తరించుకుంది. తెలుగులో 2023లో కళ్యాణ్ రామ్ హీరోగా, రాజేంద్రరెడ్డి దర్శకత్వంలో వచ్చిన అమిగోస్ అనే చిత్రం ద్వారా తొలిసారి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఇక ఈ సినిమా తర్వాత నాగార్జున, అల్లరి నరేష్ , రాజ్ తరుణ్ కలయికలో వచ్చిన నా సామిరంగా అనే సినిమాలో వరమహాలక్ష్మి అలియాస్ వరాలు పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది.ఈ రెండు తెలుగు చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె ఈ ఏడాది భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో గ్లామర్ డోస్ దట్టించి మరీ నటించింది. ఇక ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంటుంది అనుకున్నారు.

# పవన్‌తో దర్శకుడు మెహర్ రమేశ్ భేటీ
## కూతురు పెళ్లికి రావాలంటూ ఆహ్వానం



దర్శకుడు మెహర్ రమేశ్.. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిశారు. త్వరలో జరగనున్న తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్న దర్శకుడు.. ఎన్నేళ్లయినా పవన్‌తో తన బంధం శాశ్వతమని పేర్కొన్నారు. కొన్నేళ్ల క్రితం విజయవాడలో జరిగిన నా పెళ్లికి పవన్ వచ్చి నన్ను ఆశీర్వదించారు. ఈరోజు నేను విజయవాడ వచ్చి నా కుమార్తె పెళ్లికి పవన్‌ను ఆహ్వానించాను. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. కాలం మారుతుంది.. తరాలు మారతాయి.. కానీ మా సోదర బంధం శాశ్వతం' అంటూ పంచుకున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఏపీ రాష్ట్ర ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా ఇటీవల ఏపీ ప్రభుత్వం మెహర్ రమేశ్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మెహర్ రమేశ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# అనిల్ రావిపూడి మూవీలో ఛాన్స్ అంటూ ప్రకటనలు
## అవన్నీ ఫేక్..నమ్మొద్దంటూ ప్రకటన విడుదల




ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలోక్రేజ్ ఉన్న దర్శకుల్లో అనిల్ రావిపూడి ఒకరు. ఆయన మూవీలో నటించేందుకు ఎంతో మంది ఆసక్తి చూపుతారు. దీన్నే అదనుగా తీసుకుని కొంతమంది సరికొత్త మోసానికి తెరలేపారు. ఈ విషయం కాస్తా చిత్ర నిర్మాణ సంస్థ దృష్టికి వెళ్లడంతో అవన్నీ ఫేక్ అంటూ ప్రకటన ఇవ్వాల్సి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కథానాయకులుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ మూవీ రూపొందుతున్నది. కీర్తి సురేశ్, కృతిశెట్టి కథానాయికలు. ఇటీవల పూజా కార్యక్రమాలతో ఈ మూవీ మొదలైంది. అంతేకాదు, 'రాయల సీమ నేపథ్యం' అంటూ ప్రచారాన్ని కూడా అనిల్ రావిపూడి వినూత్నంగా ప్రారంభించారు. ఈ క్రమంలో ఇందులో నటించే అవకాశం ఇప్పిస్తామంటూ కొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటనలు ఇవ్వడం మొదలు పెట్టారు. దీంతో అవన్నీ ఫేక్ అంటూ నిర్మాణ సంస్థ ÷న్ స్క్రీన్స్ తెలిపింది. మా సినిమా పేరుతో ఒక నకిలీ కాస్టింగ్ కాల్ సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ కాస్టింగ్ కాల్‌కు, మా చిత్ర బృందానికి ఎలాంటి సంబంధం లేదు. దయచేసి అలాంటి మోసపూరిత ప్రకటనలను నమ్మొద్దు. మా సినిమా తరఫున కాస్టింగ్ పేరుతో సంప్రదిస్తున్న వ్యక్తులకు మీ వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పత్రాలు లేదా డబ్బు ఇవ్వవద్దని విజ్ఞప్తి. మా చిత్రానికి సంబంధించిన ఏవైనా అధికారిక కాస్టింగ్ ప్రకటనలు ఉంటే, అవి కేవలం మా అధికారిక, ధ్రువీకరించిన సోషల్ మీడియా ఖాతాల ద్వారానే ప్రకటిస్తాం. జాగ్రత్తగా ఉండండి. మోసగాళ్ల వలలో పడొద్దని హెచ్చరించారు.

-------